## అధ్యాయము 34

# పునరుద్ధరణ: దేవుడు నిబంధనను పునరుద్ధరించుట

ఇశ్రాయేలీయుల దేవునిపై తిరిగుబాటు చేసిన (మత భ్రష్టత్వము) తరువాత వారి పునరుద్ధరణను గూర్చిన కథనముతో అధ్యాయము 34 ముగుస్తుంది. దేవుడు మోషేను పర్వతంపైకి రమ్మని పిలిచెను, అక్కడ రెండు రాతిపలకల మీద మరలా పది ఆజ్ఞలను వ్రాసెను (34:1-4). ఆయన కృపగల దేవుడుగా దోషులను నిర్దోషులుగా ఎంచని వాడుగా కనుపరచుకొన్నాడు (34:5-7). ప్రజలను క్షమించుమని మోషే దేవునిని అడిగెను (34:8, 9), మరియు ఇశ్రాయేలీయులతో నిబంధన చేసుకని కనానీయులను వారియెదుట వెళ్లగొట్టెదనని దేవుడు సమాధానమిచ్చెను (34:10, 11). విగ్రహారాధనగల రాజ్యములతో వారు నిబంధన చేసికొనకూడదు (34:12-17).

ఆరాధనకు సంబంధించిన నియమాలను ఒత్తి చెప్పి, దేవుడు మోషేకు ఇచ్చిన ఆజ్ఞలలో మరియు నిబంధనలలో కొన్నింటిని, పునరావృతం చేసెను (34:18-26). ఆయన పర్వతంపై నలభై పగళ్లు మరియు నలభై రాత్రులు నుండగా మోషే దేవుని మాటలను వ్రాసెను (34:27, 28). ఆయన పర్వతము నుండి దిగివచ్చుచుండగా, దేవునిని సన్నిధిలో ఉన్నట్లు తన ముఖచర్మము ప్రకాశించెను (34:29, 30, 33-35). అప్పుడు ఆయన ఆజ్ఞలను గూర్చిన మాటలను ప్రజలకు తెలియపరచెను (34:31, 32).

ఇశ్రాయేలీయులు పాపం చేసిన పిమ్మట, దేవునితో తిరిగి సమాధానపడు అవసరం వారికి ఉంది. 24వ అధ్యాయములో నిబంధనను స్థిరపరచు వేడుకను గూర్చి 34వ అధ్యాయములో కూడా చెప్పబడినది. నిబంధనను గూర్చిన రెండు ధృవీకరణ వేడుకలకు మునుపు మోషే పర్వతంపైకి వెళ్లి దేవుని ప్రత్యక్షతను చూసెను. రెండు సమయాల్లో, దేవుడు మోషేకు ఆజ్ఞలను ఇచ్చాడు, అవి మోషే వ్రాసుకొని ప్రజలకు ప్రకటించాడు. నిబంధనను గూర్చి రెండు ధృవీకరణ వేడుకల్లో గల భేదం ఏమనగా రెండవ దానిలో ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రముకు విధేయత చూపుతామని ఎటువంటి హామీ ఇవ్వలేదు. బహుశా 34:32లో చేసిన బహిర్గత అంగీకారం అర్థం చేసుకొనబడాలి.

పంచగ్రంథాలు వివిధ ఆధారాల ద్వారా అమర్చబడిందని విశ్వసించు పండితులు అధ్యాయములు 24 మరియు 34 ఒకే సంఘటనను గూర్చిన వేరు వేరు కథనములు అని చెప్తుంటారు. అయితే, అసలైన సంఘటన యొక్క ఉద్దేశము మరియు

అర్థవంతమైన పునర్నిర్మాణ ఫలితంగా సారూప్యతలను అర్థం చేసుకుంటే, ఈ పాఠం మంచి అర్థాన్ని ఇస్తుంది. ఇశ్రాయేలీయులు నిబంధనను ఉల్లంఘించినను, దేవుడు నిబంధనను పునరుద్ధరించుటవలన వారిని క్షమించాడనుటలో సందేహాలు లేవు.

## నిబంధనను పునరావృతం చేయాలన్న దేవుని ఇష్టత (34:1-4)

**[1]మరియు యెహోవా మోషేతో - మొదటి పలకలవంటి మరి రెండు రాతిపలకలను చెక్కుము. నీవు పగుల గొట్టిన మొదటి పలకలమీదనున్న వాక్యములను నేను ఈ పలకలమీద వ్రాసెదను. [2]ఉదయమునకు నీవు సిద్ధపడి ఉదయమున సీనాయి కొండయెక్కి అక్కడ శిఖరముమీద నా సన్నిధిని నిలిచియుండవలెను. [3]ఏ నరుడును నీతో ఈ కొండకు రాకూడదు; ఏ నరుడును ఈ కొండమీద ఎక్కడనైనను కనబడకూడదు; ఈ కొండ యెదుట గొర్రెలైనను ఎద్దులైనను మేయకూడదని సెలవిచ్చెను. [4]కాబట్టి అతడు మొదటి పలకవంటి రెండు రాతిపలకలను చెక్కెను. మోషే తనకు యెహోవా ఆజ్ఞాపించినట్లు ఉదయమందు పెందలకడ లేచి ఆ రెండు రాతిపలకలను చేతపట్టుకొని సీనాయికొండ ఎక్కగా.**

మోషే పర్వతంపైకి వెళ్లుటతో నిబంధన పునరుద్ధరణ ప్రారంభమాయెను. ఆయన పర్వతంపై ఉండుటకు రెండు కారణాలున్నాయి. (1) ఆయన మహిమను చూడాలని (33:18), ఇశ్రాయేలీయుల నుండి ఆయన సన్నిధిని ఉపసంహరిస్తానన్న దేవుని ముప్పు ద్వారా ప్రేరేపించబడిన మోషే విన్నపముకు దేవుడు స్పందించాడు (33:3). ఆయన యెదుట మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు ఉన్న ప్రత్యేక స్థానమును తెలియజేయుటకు ఇది ఒక మార్గము (33:16). (2) ఇశ్రాయేలీయులు బంగారపు దూడను ఆరాధించినప్పుడు వారు అవిధేయత చూపిన నియమమును మరియు నిబంధనను దేవుడు పునరావృతం చేసెను (32:1-10).

**వచనము 1. మోషే** పొందుకొనినది నూతన నియమాలు కాదు. బదులుగా, దేవుడు మునుపు ఆయన ప్రజలతో చేసిన నిబంధనను పునరావృతం చేస్తున్నాడు. **మొదటి పలకలమీదనున్న వాక్యములను** అనగా ఇశ్రాయేలీయులకు దేవుడు మునుపు ఇచ్చిన పది ఆజ్ఞలను సూచిస్తుంది (34:28; ద్వితీ. 4:13; 5:22; 10:4). మునుపటి పలకలు మోషే చేత **పగుల గొట్టిబడినవన్న** సత్యము చిహ్నాత్మకంగా దేవుడు తమతో చేసిన నిబంధనను ఇశ్రాయేలీయులు అతిక్రమించారని సూచిస్తుంది (32:19).

**వచనములు 2, 3.** దేవుడు మోషేకు ఇచ్చిన హెచ్చరికలలో సమయము (**ఉదయము**) మరియు స్థలము (**సీనాయి కొండ శిఖరము**) ఇచ్చెను. మొదటిగా ధర్మశాస్త్రము ఇచ్చినప్పుడు చెప్పిన విధంగానే (19:12, 13), ప్రజలు మరియు జంతువులు ఆ **పర్వతమునకు** దూరంగా ఉండాలని దేవుడు మోషేకు హెచ్చరించెను. మోషే అక్కడ ఉండగానే దేవుడు మోషేతో ఉన్నాడు, తద్వారా ఈ అనుభవం మరింత అద్భుతమైనది.

**వచనము 4.** దేవుడు ఆజ్ఞాపించిన విధంగానే మోషే **రెండు రాతిపలకలను చెక్కి** మరుసటి **ఉదయకాలమున** కొండపైకి వెళ్లినప్పుడు వాటిని అతనితో కూడా

తీసుకువెళ్లెను.

## దేవుని పేరు మరియు స్వభావము ప్రకటించబడెను (34:5-9)

**5మేఘములో యెహోవా దిగి అక్కడ అతనితో నిలిచి యెహోవా అను నామమును ప్రకటించెను. 6అతని యెదుట యెహోవా అతని దాటి వెళ్లుచు - యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములుగల దేవుడైన యెహోవా. 7ఆయన వేయి వేలమందికి కృపను చూపుచు, దోషమును అపరాధమును, పాపమును క్షమించును గాని ఆయన ఏమాత్రమును దోషులను నిర్దోషులగా ఎంచక మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారుల మీదికిని కుమారుల కుమారుల మీదికిని రప్పించునని ప్రకటించెను. 8అందుకు మోషే త్వరపడి నేలవరకు తలవంచుకొని నమస్కారముచేసి 9- ప్రభువా, నామీద నీకు కటాక్షము కలిగినయెడల నా మనవి ఆలకించుము. దయచేసి నా ప్రభువు నా మధ్యను ఉండి మాతోకూడ రావలెను. వీరు లోబడనొల్లని ప్రజలు, మా దోషమును పాపమును క్షమించి మమ్మును నీ స్వాస్థ్యముగా చేసికొనుమనెను.**

**వచనము 5.** పర్వతంపై, మోషే **యెహోవా అను నామమును ప్రకటించి**; దేవునికి ప్రార్థించి ఆయనను ఆరాధించిరి. దేవుడు ఆయన సన్నిధికి చిహ్నమైన **మేఘములో** దిగి వచ్చి స్పందించెను. అంతేకాక, దేవుడు **అతనితో నిలిచెను.**

**వచనము 6.** దేవుడు ఇశ్రాయేలీయులతో నేను మీతో కూడా రాను అని చెప్పెను కాబట్టి తరువాత ఏమి జరిగిందో ఊహించిన ముగింపే జరిగింది (33:3): మోషే యెదుట **యెహోవా దాటి వెళ్లెను**. ఆయన మోషేకు తనను కనుపరచుకొంటానని చెప్పెను గనుక దేవుని యొక్క ఈ ప్రత్యక్షత ఒక గొప్ప వేడుకగా ఉంది. ఆ సమయం నుండి కూడా మోషే దేవుని చూచిన వ్యక్తిగా ముద్ర వేయబడ్డాడు. ఆ అనుభవమునకు రుజువు 34:29-35 ప్రకారం ఆయన ముఖములో కనిపించింది.

దేవుడు మోషేకు కనిపించడము మాత్రమే గాక ఆయన స్వభావమును మరియు పేరును ప్రకటించెను (33:19). ఆయన వ్యక్తిగత పేరు **యెహోవా** అని ప్రకటించెను. ఈ పేరు దేవుని యొక్క దైవ లక్షణాలన్నిటిని సూచిస్తుంది. తరువాత, పునరావృతంతో, ఆయన **దేవుడైన యెహోవా** అని చెప్పాడు. ఇశ్రాయేలీయులకు "యెహోవా" అను పేరు గలిగిన ఒక శక్తివంతమైన దైవం, అద్వితీయ నిజమైన దేవుడు ఉన్నాడు.

దేవుడు ఐదు గుణాలను వెల్లడిపరుస్తూ దేవుడు ఆయన స్వభావమును వివరించుటకు కొనసాగించెను.[1] (1) ఆయన **కనికరము** లేదా దయగలవాడు, కృపాసత్యములుగలవాడు. ఒక తండ్రి తన పిల్లలపై శ్రద్ధ వహించినట్లు ఆయన ప్రజలను అమితంగా ప్రేమిస్తున్నాడు (శ్రద్ధ వహిస్తున్నాడు). (2) ఆయన **దయగలవాడు**, పొందుకొనుటకు ఏ అర్హత లేనివారికి ఆయన (కృపను) చూపువాడు. (3) ఆయన **దీర్ఘశాంతము గలవాడు** అనగా దీర్ఘశాంతుడు మరియు "సహనము" గలవాడు. (4) ఆయన **విస్తారమైన కృపాసత్యములుగల** లేదా "విశ్వాసయోగ్యమైన ప్రేమ."

(5) ఆయన **సత్యవంతుడు** లేదా నమ్మకమైనవాడు. ఆయన ప్రజలు ఆయనను నిరుత్సాహపరచినను లేదా విడిచిపెట్టిననూ సరే దేవుడు ఆయన నిబంధనకు కట్టుబడి ఉంటాడు.

**వచనము 7.** దేవుడు **వేయి వేలమందికి** [20:6 చూడండి] **కృపను చూపుచు,** మరియు **దోషమును అపరాధమును పాపమును క్షమించువాడు.** వేయి వేలమందికి కృపను చూపు అతని స్వభావము అనేది ఆయన ప్రేమ యొక్క విస్తృతి పరిధిని తెలియజేస్తుంది మరి ముఖ్యంగా ఆయనతో నిబంధన కలిగి ఉన్నవారితో ఆయన చూపిన కృపను తెలియజేస్తుంది. దేవుడు క్షమిస్తాడన్న వార్త మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు గొప్ప ఆదరణ కలిగించి యుండవచ్చు ఎందుకనగా ప్రజలు గొప్ప పాపం చేసి క్షమాపణ అవసరతలో ఉన్నందున (32:30-32). దేవుని దయ యొక్క లోతు అవిధేయతకు ఉపయోగించబడిన మూడు పదాల ద్వారా ఒత్తి చెప్పబడింది: "దోషము," "అపరాధము," మరియు "పాపము."

అదే సమయంలో, దేవుడు న్యాయవంతుడు మరియు దయగలవాడు కూడా: **ఆయన ఏమాత్రమును దోషులను నిర్దోషులగా ఎంచక మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారుల మీదికిని కుమారుల కుమారుల మీదికిని రప్పించునని ప్రకటించెను** (20:5పై వ్యాఖ్యానం చూడండి). ఆయన "దోషులను" శిక్షించాలని ఆయన న్యాయం కోరుతుంది.

**వచనము 8.** దేవుడు మోషేకు తనను తాను ప్రత్యక్షపరచుకొనిన తదుపరి, మోషే నేలవరకు తలవంచుకొని దేవునికి **నమస్కారముచేసెను.** నిజమైన మరియు సత్యమైన దేవునిని ఎదుర్కొనగల సరియైన స్పందన ఏమనగా (1) ఆయనతో పోలిస్తే ఒకరి పాపం మరియు అసమర్థత వలన వచ్చిన వినయము, మరియు (2) స్తుతులతో ఆయన గొప్పశక్తిని మరియు మంచితనమును గుర్తించిన ఆరాధన.

**వచనము 9.** మోషే మరలా దేవుని సన్నిధిని **క్షమాపణను** అడిగాడు. దేవుడు మునుపు మీతో కూడా రాను (33:3) అని చెప్పెను గనుక ఇశ్రాయేలీయులు కనానుకు వెళ్లుచున్న సమయంలో ఆయన (మోషే) **నా ప్రభువు మా మధ్యను ఉండి** మాతోకూడ రావలెను అని **ప్రభువును** (אֲדֹנָי, *'Adonay*) అడిగెను. మోషే ఇశ్రాయేలీయుల పాపమును తిరస్కరించలేదు లేదా క్షమించలేదు గానీ **లోబడనొల్లని** లేదా మెడవంచనివారని ఒప్పుకొన్నాడు (32:9పై వ్యాఖ్యానం చూడండి). మోషే అప్పుడు దేవుని క్షమాపణ కొరకు వేడుకొనెను మరియు ఆయన వారితో నిబంధనను పునరావృతం చేసికొని తన **స్వకీయ సంపాదనగా** ఆయన వారిని తీసుకున్నాడు (19:5 చూడండి).

## నిబంధన పునరుద్ధరించబడెను (34:10)

**10అందుకు ఆయన - ఇదిగో నేను ఒక నిబంధన చేయుచున్నాను; భూమిమీద ఎక్కడైనను ఏజనములోనునైనను చేయబడని అద్భుతములు ప్రజలందరియెదుట చేసెదను. నీవు ఏ ప్రజల నడుమనున్నావో ఆ ప్రజలందరును యెహోవా కార్యమును**

**చూచెదరు. నేను నీయెడల చేయబోవునది భయంకరమైనది.**

**వచనము 10.** మోషే విజ్ఞాపనకు **యెహోవా** ఒప్పుకొని, **నిబంధనను చేస్తాను** అని చెప్పెను. ఇక్కడ చెప్పబడిన నిబంధన దేవుడు మునుపు ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనకు వివరణగా కనిపిస్తుంది (19:5, 6; ద్వితీ. 9; 10 చూడండి). "ఈ 'నూతనీకరణ' అనేది పదములలో కాకపోయినా ఆలోచనలో పునరావృతమును కలిగిస్తుంది (ఉదా. వచనములు 5-7లోని దేవుని ప్రత్యక్షతలో మరియు వచనములు 12-25లోని నిబంధన వాక్కులు)" అని R. A. Cole చెప్పాడు.[2]

ఆయనకు ప్రత్యేకమైన **ప్రజలుగా** ఉండుట అంటే ఏమిటో దేవుడు వివరించాడు: ఇశ్రాయేలీయులు ఆయనకు చెందినవారు గనుక, వారి కొరకు **భూమిమీద ఎక్కడైనను ఏ జనములోనునైనను చేయబడని అద్భుతములు ప్రజలందరియెదుట చేసెదనని** చెప్పాడు. ఖచ్చితంగా, ఈ అద్భుతములు లేదా సూచక క్రియలు మాట్లాడినప్పుడు దేవుడు ఏమి సూచించాడో స్పష్టంగా లేదు. ఇశ్రాయేలీయులు అరణ్యంలో అద్భుతములను అనుభవించారు, కానీ మిగతావి రాబోతున్నాయి. బహుశా కనాను స్వాధీనముకు సంబంధించిన అద్భుతములను దేవుడు చెప్తున్నాడేమో. ఇశ్రాయేలీయులు యోర్దాను నదిని ఆరిన నేలమీద నడచుటను గానీ లేదా యెరికో గోడలను పడగొట్టుట (యెహో. 3; 6) అనువాటిని దేశములు మునుపెన్నడు చూడలేదు. ఇశ్రాయేలీయులకు తరుపున ఆయన కార్యములు **భయంకరమైనవి**, అనగా "అద్భుతమైనవి." దేవునిచే చేయబడిన పూర్తి నాశనమును - కొన్నిసార్లు అద్భుతంగా (జరిగించిన నాశనమును) దేశాలు అనుభవించాలి.

## ధర్మశాస్త్రము పునఃప్రచురణ చేయబడెను (34:11-26)

### ఏ రాజ్యముతోనైనను ఒక నిబంధనను గూర్చిన దేవుని హెచ్చరిక (34:11-17)

**11నేడు నేను నీకాజ్ఞాపించుదానిననుసరించి నడువుము. ఇదిగో నేను అమోరీయులను, కనానీయులను హిత్తీయులను పెరిజ్జీయులను హివ్వీయులను యెబూసీయులను నీయెదుటనుండి వెళ్లగొట్టెదను. 12నీవు ఎక్కడికి వెళ్లుచున్నావో ఆ దేశపు నివాసులతో నిబంధన చేసికొనకుండ జాగ్రత్తపడుము. ఒకవేళ అది నీకు ఉరికావచ్చును. 13కాబట్టి మీరు వారి బలిపీఠములను పడగొట్టి వారి బొమ్మలను పగులగొట్టి వారి దేవతా స్తంభములను పడగొట్టవలెను. 14- ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషముగల యెహోవా; ఆయన రోషముగల దేవుడు. 15ఆ దేశపు నివాసులతో నిబంధన చేసికొనకుండ జాగ్రత్తపడుము; వారు ఇతరుల దేవతలతో వ్యభిచరించి ఆ దేవతలకు బలి అర్పించునప్పుడు ఒకడు నిన్ను పిలిచినయెడల నీవు వాని బలిద్రవ్యమును తినకుండ చూచుకొనుము. 16మరియు నీవు నీ కుమారులకొరకు వారి కుమార్తెలను పుచ్చుకొనునెడల వారి కుమార్తెలు తమ దేవతలతో వ్యభిచరించి నీ కుమారులను తమ దేవతలతో వ్యభిచరింపచేయుదురేమో.**

[17]**పోతపోసిన దేవతలను చేసికొనవలదు.**

**వచనములు 11, 12.** దేవుడు ఆయన ఇచ్చిన నిబంధనను నెరవేర్చుతానని హామీ ఇచ్చినప్పుడు, వారు (ప్రజలు) తమ బాధ్యతలను ఎలా నెరవేర్చాలనేది కూడా చెప్పాడు. వారు దేవునితో పునరావృతం చేస్తున్న నిబంధన విశిష్టమైనది. వారు ప్రయాణించి వెళ్లుచున్న **దేశపు నివాసులతో** అనగా వారు **అమోరీయులైనా, కనానీయులైనా, హిత్తీయులైనా, పెరిజ్జీయులలైనా హివ్వీయులైనా యెబూసీయులైనను సరే** వారితో **నిబంధన** చేసికొనుటకు అనుమతించబడలేదు (3:8, 17; 13:5; 23:23; 33:2 చూడండి). ఎందుకు? ఎందుచేతననగా, దేవుడు ఈ ప్రజలను (23:23) "పూర్తిగా నాశనము" చేసి వాగ్దాన దేశము నుండి [వారిని] **వెళ్లగొట్టడం** ఆయన ఉద్దేశము. అదియు గాక, అలాటి నిబంధన దేవుని ప్రజలకు **ఉరిగావచ్చును,** అది వారిని పాపము మరియు నాశనములోకి నడుపును (10:7; 23:23 చూడండి).

**వచనము 13.** ఇశ్రాయేలీయులు కనానీయులతో నిబంధన చేసుకోము అని నిర్ధారించడానికి, వారు (ఇశ్రాయేలీయులు) వారు (కనానీయులు) తమ దేవతలకు బలులు అర్పించు **బలిపీఠములను పడగొట్టాలి.** తదుపరి, ఇశ్రాయేలీయులు **వారి బొమ్మలను పగులగొట్టి వారి దేవతా స్తంభములను పడగొట్టవలెను** (23:24పై వ్యాఖ్యానము చూడండి). "బొమ్మలు" (Asherim) అనేది "బొమ్మ" (Asherah)కు బహువచనము, "ఇది చెక్కబడిన స్తంభముగా ఉండి దేవతను [ఆ పేరుతో] లేదా ఆమె పవిత్ర చెట్టును సూచిస్తుంది"; అలాటిది "స్పష్టంగా చెక్కతో చేయబడి (న్యాయాధి. 6:25-26; 1 రాజులు 15:13) మరియు బలిపీఠము ప్రక్క నిలుస్తుంది."[4]

**వచనము 14.** ఈ అవసరత మొదటి రెండు ఆజ్ఞలు అనగా: **వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు** (20:3 చూడండి) మరియు "నీకొరకు పోతపోసిన దేవతలను చేసికొనవలదు" (34:17; 20:4 చూడండి) అను వాటిపై ఆధారపడి ఉంది. దేవుడు ఆయనను **రోషము**గలవానిగా వివరించుకొనెను అనగా ఇశ్రాయేలీయుల జీవితంలో ఆయనకు పోటీగా ఎవరైనా లేదా ఏదైనా ఉండుటకు ఆయన అనుమతించడు. వేరొక దేవతను ఆరాధించినట్లైతే ప్రజలు నాశనం చేయబడతారు (20:5పై వ్యాఖ్యానం చూడండి).

**వచనములు 15, 16. దేశపు** నివాసులతో నిబంధన చేయుట వలన అది ఇశ్రాయేలీయులు వారి (కనానీయుల) దేవతలకు బలి అర్పించుటకు మరియు తమ దేవతలకు అర్పించిన బలిద్రవ్యమును తినుటకు దారితీస్తుంది. ఈ దేశపువారితో వివాహము చేసికొన్నట్లైతే ఇశ్రాయేలీయులు వారి **దేవతలతో వ్యభిచరింపచేయుటకు** కారణమోతుంది. ఇశ్రాయేలీయుల నిజమైన "భర్తయైన" దేవుడను విడిచిపెట్టు ఆత్మీయ వ్యభిచారం చేసి "ప్రేమికుల," వైపు లేదా తప్పుడు దేవతలవైపు తిరుగుటను ఈ వాక్యభాగం ప్రథమంగా సూచిస్తుంది (యెహె. 16; హోషేయ 2). అయితే, లైంగిక కార్యకలాపాలు సంచలనాత్మక పవిత్రమైన అన్యమత ప్రజల మతపరమైన వేడుకల్లో భాగంగా ఉన్నాయి.

ఇశ్రాయేలీయులకు ఈ హెచ్చరిక యొక్క అవసరత రాజ్యము యొక్క తరువాత చరిత్రలో కనిపిస్తుంది. ఇశ్రాయేలీయులు తరచుగా, ధర్మశాస్త్ర బోధన మరియు ప్రవక్తల

హెచ్చరికలున్ననూ ప్రమాదకరమైన పరిణామాలకు దారితీసే ఇతర ప్రజలతో సంబంధం పెట్టుకొన్నారు. దేవుడు చేయొద్దని హెచ్చరించిన ఒక ఉదాహరణ సంఖ్యాకాండము 25:1-3లో కనిపిస్తుంది. తరువాత, ఆ వేడుకలో ఇశ్రాయేలీయులు చేసిన పాపములో లైంగిక అనైతికత కూడా ఉంది అని లేఖనము సూచిస్తుంది (సంఖ్యా. 25:6-8).

**వచనము 17.** వాక్యభాగము ఈ ఆజ్ఞతో ముగుస్తుంది: **పోతపోసిన దేవతలను చేసికొనవలదు.** వచనములు 14 నుండి 17 వరకు chiastic క్రమమును (ABBA) చూపిస్తుంది:

A1: "వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు" (34:14).

B1: "ఆ దేశపు నివాసులతో నిబంధన చేసికొనకుండ జాగ్రత్తపడుము; వారు ఇతరుల దేవతలతో వ్యభిచరించి ఆ దేవతలకు బలి అర్పించునప్పుడు ఒకడు నిన్ను పిలిచినయెడల నీవు వాని బలిని తినకుండ చూచుకొనుము" (34:15).

B2: "మరియు నీవు నీ కుమారులకొరకు వారి కుమార్తెలను పుచ్చుకొనునెడల వారి కుమార్తెలు తమ దేవతలతో వ్యభిచరించి నీ కుమారులను తమ దేవతలతో వ్యభిచరింపచేయుదురేమో" (34:16).

A2: "పోతపోసిన దేవతలను చేసికొనవలదు" (34:17).

వచనము 17 వచనము 14ని సమాంతరం చేస్తుంది; కలిపి తీసుకుంటే, ఈ వచనములను దేవత ఆరాధనను మరియు ఉత్పత్తిని నిషేదిస్తుంది. వచనము 17 రెండవ ఆజ్ఞకు కొంచెం వేరు పదాలతో భిన్నంగా ఉంది (20:4). అది "చెక్కబడిన ప్రతిమలకు" బదులుగా "పోతపోసిన దేవతలను" నిషేధించింది. ఈ విధంగా, ఆజ్ఞ ప్రత్యేకంగా నిబంధన పునరావృతమునకు కారణమైన - అనగా పోతపోసిన దేవతలను ఆరాధించుట (32:4; 20:23 చూడండి) అను పాపమును గూర్చి మాట్లాడుతుంది.

## ఆరాధనలో ఇశ్రాయేలీయులకు ఆచరించవలసిన బాధ్యతలను గూర్చి దేవుడు ఒత్తి చెప్పుట (34:18-26)

**[18]మీరు పొంగని వాటి పండుగ ఆచరింపవలెను. నేను నీ కాజ్ఞాపించినట్లు అబీబునెలలో నియామక కాలమందు ఏడుదినములు పొంగనివాటినే తినవలెను. ఏలయనగా అబీబు నెలలో ఐగుప్తులోనుండి మీరు బయలుదేరి వచ్చితిరి. [19]ప్రతి తొలిచూలు పిల్లయు నాది. నీ పశువులలో తొలిచూలుదైన ప్రతి మగది దూడయే గాని గొర్రెపిల్లయేగాని అది నాదగును. [20]గొర్రెపిల్లను ఇచ్చి గాడిద తొలిపిల్లను విడిపింపవలెను, దాని విమోచింపనియెడల దాని మెడను విరుగదీయవలెను. నీ కుమారులలో ప్రతి తొలిచూలువాని విడిపింపవలెను, నా సన్నిధిని వారు వట్టిచేతులతో కనబడవలదు. [21]ఆరు దినములు నీవు పనిచేసి ఏడవ దినమున విశ్రమింపవలెను. దున్ను కాలమందైనను కోయుకాలమందైనను ఆ దినమున విశ్రమింపవలెను. [22]మరియు నీవు**

**గోధుమలకోతలో ప్రథమ ఫలముల పండుగను, అనగా వారముల పండుగను సంవత్సరాంతమందు పంటకూర్చు పండుగను ఆచరింపవలెను. [23]సంవత్సరమునకు ముమ్మారు నీ పురుషులందరును ప్రభువును ఇశ్రాయేలీయుల దేవుడునైన యెహోవా సన్నిధిని కనబడవలెను. [24]ఏలయనగా నీ యెదుటనుండి జనములను వెళ్లగొట్టి నీ పొలిమేరలను గొప్పవిగా చేసెదను. మరియు నీవు సంవత్సరమునకు ముమ్మారు నీ దేవుడైన యెహోవా సన్నిధిని కనబడబోవునప్పుడు ఎవడును నీ భూమిని ఆశింపడు. [25]నీవు పులిసినదానితో నా బలిరక్తమును అర్పింపకూడదు; పస్కాపండుగలోని బలిసంబంధమైన మాంసమును ఉదయకాలమువరకు ఉంచకూడదు. [26]నీ భూమియొక్క ప్రథమఫలములలో మొదటివి నీ దేవుడైన యెహోవా మందిరములోనికి తేవలెను. మేకపిల్లను దాని తల్లిపాలతో ఉడకబెట్ట కూడదనెను.**

కనాను దేవతలకు మరియు ప్రజలకు (ఇశ్రాయేలీయులకు) సంబంధించిన నియమాల నుండి (34:11-17) దేవుని ఆరాధనను గూర్చిన సాధారణ నియమాల (34:18-26) వైపు వాక్యభాగం కదలుతుంది. ఈ భాగము దేవుని నుండి వచ్చిన శాసనాలను గూర్చి చెప్పుటలో (23:12-19) మరియు నిర్గమము సమయంలో జ్యేష్ఠ కుమారులను గూర్చిన వివరణను గూర్చిన నియమాలను (13:12, 13) పునరావృతం చేస్తుంది. ఈ కట్టడలలోని దృష్టి ఇశ్రాయేలీయులు ఆచరించవలెనని ఆజ్ఞాపించబడిన పండుగలపై మరియు ప్రత్యేక దినములపై మరియు దేవునికి ఇశ్రాయేలీయులు ఏమి అర్పించాలి అను విషయంపై ఉంది.

ఈ శాసనాలు ఇక్కడ ఎందుకు ఇమడ్చబడ్డాయి? బంగారు ప్రతిమను ఆరాధించి ఇశ్రాయేలీయులు దేవుని తిరస్కరించిన తరువాత ఆరాధనకు మరియు బలులకు సంబంధించిన నియమాలు ఇచ్చుట తగిన పని అనేది ఈ ప్రశ్నకు తగిన సమాధానం. ఇశ్రాయేలీయుల సమస్య ఏమనగా వికృత (వక్రీకరణ) ఆరాధన. ఈ నియమాలు దేవుడు కోరుకొను నిజమైన ఆరాధనను గూర్చి చిత్రీకరిస్తాయి. ఇక్కడ ఇవ్వబడిన నియమాలను అనుసరించుటవలన ఇశ్రాయేలీయులు "బంగారు దూడకు" నమస్కరించిన తప్పును మరల చేయనీయకుండా చేస్తాడు.

**వచనము 18.** పస్కా పండుగతో కలిపి ఆచరించు **పొంగనివాటి పండుగను ఆచరించవలెను** అని మొదటి నియమము ఇశ్రాయేలీయులను కోరుతుంది (13:3-10; 23:15 చూడండి). ఐగుప్తు నిర్గమమును వేడుకగా చేసికొనుటకు ప్రజలు పొంగనిరొట్టెలను తిన్నారు ఎందుచేతననగా వారు ఐగుప్తులో నుండి వెళ్లగొట్టబడినప్పుడు అది పులిసి యుండలేదు "తమకు ఆహారమును సిద్ధపరచుకొను సమయము వారికి లేదు" (12:39). ఐగుప్తు బానిసత్వములో నుండి కలిగిన ఇశ్రాయేలీయుల విమోచన మొదటి వార్షికోత్సవమునకు సంబంధించినది ఈ పండుగ.

**వచనములు 19, 20.** పులియని రొట్టెల వేడుకకు అనుసంధానముగా, తమ పిల్లలలో మరియు జంతువుల పిల్లలలో **తొలిచూలుది** దేవునికి అర్పించుమని ప్రజలు ఆజ్ఞాపించబడిరి (13:1, 2, 11-15 చూడండి). **గాడిద** అశుద్ధమైనది మరియు బలి అర్పించుటకు పనికి రానిది గనుక, **గొర్రెపిల్లను ఇచ్చి** దానిని విడిపించవలెను, లేదా దాని చంపవలెను (13:13 చూడండి). దేవుని వ్యయంలో గాడిద యజమాని తన జంతువుల

నుండి లాభం పొందుకొనుటకు అనుమతి లేదు. **కుమారులలో ప్రతి తొలిచూలు** కూడా విడిపించబడాలి; దేవునికి కుమారులలో తొలిచూలును అర్పించుటకు బదులుగా డబ్బును చెల్లించవలెను. మొదటిగా, **నా సన్నిధిని వారు వట్టిచేతులతో కనబడవలదు** అను ఆజ్ఞ దేవునికి ప్రతి తొలిచూలు కుమారునిని అర్పించు పులియని/పొంగని రొట్టెల పండుగ దినముగా సూచిస్తుంది. మరొక అవకాశవంతమైన అనువాదమేమనగా ఈ పదము ఇశ్రాయేలీయులు తమ యవ్వల కోతలో ప్రథమ ఫలములను అర్పించుటను సూచిస్తుంది (23:15 పై వ్యాఖ్యనం చూడండి; ద్వితీ. 16:16, 17 చూడండి).

**వచనము 21.** తరువాత, దేవుడు విశ్రాంతి దిన ఆజ్ఞను పునరావృతం చేస్తూ, **యేడవ దినమున విశ్రమింపవలెను** అని ఇశ్రాయేలీయులను ఒత్తి చెప్పెను (23:12 చూడండి). పంట కోతకు సిద్ధంగా ఉన్నప్పుడు రైతు తన పనిని వాయిదా వేయాలంటే అతనికి గొప్ప విశ్వాసం కావాలి. "దేవుని దయచేసిన విశ్రాంతి దినమును పాటించుట దేవునిలో మనకున్న విశ్వాసమునకు పరీక్ష అని (నిర్గమ. 16:29)," Cole చెప్పాడు.[5]

**వచనము 22.** ఇశ్రాయేలీయుల యొక్క ధార్మిక క్యాలెండర్లోని ఇతర రెండు ప్రధాన వేడుకలను ఆచరించవలెనని యెహోవా ఆయన ఆజ్ఞను పునరావృతం చేసెను: **వారముల పండుగ** లేదా "పెంతెకొస్తు," మరియు **ప్రథమ ఫలముల పండుగ** లేదా "గుడారాల పండుగ" (23:16 చూడండి). ప్రతి ఒక్క పండుగను ఆచరించు సమయము కూడా ఇవ్వబడెను. పొంగని రొట్టెల పండుగ ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులు విమోచించబడిన "అబీబు నెలలో" జరుగుతుంది (34:18). **గోధుమల కోతలోనే** వారముల పండుగ జరుగుతుంది. "వారముల పండుగ" అను పేరు నలభై - తొమ్మిది (a week of weeks, 7 x 7) దినములు జరుపుతున్నట్లు మరియు అది పులియని/పొంగని రొట్టెల తరువాత వస్తున్నట్లు సూచిస్తుంది. ఇది కోతకాలము యొక్క సగటు వ్యవధి. **సంవత్సరాంతమందు** పంటకూర్చు పండుగ ఆచరించబడేది, అనగా వ్యవసాయ క్యాలెండరులో చివరిది అని అర్థం. ఇశ్రాయేలీయులకు వేరొక క్యాలెండరు లేకపోతే, పండుగలను సరైన సమయంలో పాటించుటకు ఈ పదాలు చాలును.

**వచనములు 23, 24.** ఇశ్రాయేలీయుల **పురుషులందరూ** పండుగలలో **ముమ్మారు దేవుడునైన యెహోవా సన్నిధిని కనబడవలెను** అని అజ్ఞాపించబడెను (23:17 చూడండి). ఈ వేడుకలలో ప్రజలు ఆయన యెదుట కనబడవలసిన స్థలము ఏదో ఇక్కడ ప్రత్యేకముగా తెలుపబడలేదు. తరువాత, అర్పణలు అర్పించుటకు స్థలమును ఎన్నుకొనెదనని దేవుడు చెప్పెను (ద్వితీ. 12:5-14). రాజుల పరిపాలనకు మునుపు, ప్రత్యక్ష గుడారము ఉన్నచోట మరియు నిబంధన మందసము ఉన్నచోట బలులు అర్పించబడేవి. చివరకు, దేవుని శాశ్వత సింహాసనముగా సొలొమోను కట్టించిన యెరూషలేము దేవాలయమే దేవుడు ఏర్పరచుకొన్న స్థలము.

వేడుకలో ఇశ్రాయేలీయులు దేవునిని ఆరాధించుటకు వెళ్లినప్పుడు, తమ భూములు పూర్వ నివాసులు స్వాధీనం చేసుకొంటారని ఆందోళన చెందవలసిన అవసరం లేదు ఎందుకనగా, దేవుడు **నీ జనములను వెళ్లగొట్టి** [ఇశ్రాయేలీయుల] **పొలిమేరలను గొప్పవిగా చేస్తాడు**. వారు **యెహోవా సన్నిధిని కనబడుటకు** వెళ్లినప్పుడు **ఎవడును** [వారి] **భూమిని ఆశింపడు**. మునుపటి నివాసులకు బదులుగా, తక్కువ

అవకాశం ఉన్న సలహా ఏమనగా "ఎవడును" అనేది తక్కువ ఆత్మీయత కలిగి పండుగలకు హాజరు కాని ఇశ్రాయేలీయుల పొరుగువారిని సూచిస్తుంది. ఎక్కువ భక్తి కలిగి (ఆత్మీయత) దేవునిని ఆరాధించుటకు వెళ్లిన వారి సరిహద్దు రాయిని జరుపుటకు ప్రలోభపెట్టబడి ఉంటారు (ద్వితీ. 19:14).[6]

**వచనము 25.** ఇతర వ్యక్తిగత శాసనములు (నియమాలు) బలులకు మరియు అర్పణలకు సంబంధించి ఇవ్వబడినవి. (1) **పులిసినదానితో** పాటుగా జంతువు **బలిరక్తమును అర్పింపకూడదు.** (2) **పస్కాపండుగలో** అర్పించబడిన బలిపశువును పండుగలోనే పూర్తిగా తినివేయవలెను. తినకుండా మిగిలిన భాగము కాల్చివేయవలెను; మిగిలినది ఏదియు **ఉదయకాలము వరకు ఉంచకూడదు** (23:18పై వ్యాఖ్యానం చూడండి).

**వచనము 26. ప్రథమ ఫలములు -** జంతువులలో మరియు ప్రజలలో మాత్రమే కాదు గానీ, పంటలో కూడా దేవునికి అర్పించవలెను; అవి **యెహోవా మందిరములోనికి తేవలయును.** ఈ నియయము ప్రత్యక్ష గుడారము మరియు తదుపరి దేవాలయపు నిర్మాణము సంపూర్తిని ఆశిస్తుంది (23:19 చూడండి).

జాబితాలో చివరి అవసరం ఏమనగా, **మేకపిల్లను దాని తల్లిపాలతో ఉడకబెట్టకూడదు** అనేది ఒక విధంగా ఆరాధనకు మరియు అర్పణకు సంబంధించి ఉంటుంది. అనుమానం లేకుండా, ఇది ఇశ్రాయేలీయులను దేవతలను ఆరాధన చేయకుండా చేస్తుంది (23:19పై వ్యాఖ్యానం చూడండి). అధ్యాయము 34లో పునరావృతం చేయబడిన ఆరాధనకు సంబంధించిన నియమాల నమూనాతో ఈ నియమము ముగుస్తుంది.

34:18-26లో నమోదు చేయబడిన నియమాలు కొండపై రెండవసారి నలభై దినములు గడిపిన కాలసమయంలో మోషేకు ఇవ్వబడిన నియమాల నమూనా మాత్రమే. అవి మోషేకు మరియు మొదటి చదువరులకు (లేదా చదువుట వినిన వారికి) మాత్రమే ప్రత్యేకముగా ఉన్నాయి ఎందుకనగా ఇశ్రాయేలీయులు పాల్గొంటున్న పాపమునకు సంబంధించిన కార్యకలాపాలకు సంబంధం కలిగియున్నారు గనుక. ఈ నియమాల ద్వారా, దేవుని ప్రజలు ఆయనను ఆమోదయోగ్యంగా ఎలా ఆరాధించాలో మరలా నొక్కి చెప్తున్నాడు.

ఈ అధ్యాయములో నున్న నియమాలు (34:10-26; 34:14-26; లేదా 34:17-26) "మతపరమైన ఆజ్ఞలు" మరియు ఇవి 20:1-17లో నున్న "నైతిక ఆజ్ఞలకు" వ్యతిరేకంగా ఉన్నాయని లిబరల్ పండితులు ఆలోచిస్తారు.[7] అధ్యాయము 34లో నున్న ఒడంబడిక చేసిన కథనము అధ్యాయములు 20 నుండి 24లో ప్రత్యామ్నాయ కథనముగా ఉందను ఆలోచనను సూచిస్తుంది.

అధ్యాయము 34 ప్రధమంగా ఆచారమును గూర్చి మాట్లాడుతుంది గానీ పది ఆజ్ఞలకు ప్రత్యమ్నాయంగా ఉండు నియమాలుగా అవి కనిపించవని చెప్పుటలో సందేహం లేదు. వాస్తవంగా, ఈ వాక్యభాగంలో కనిపించు "మతపరమైన నియమాలు" decalogue అని చెప్పబడు పది ఆజ్ఞలకు ప్రత్యమ్నాయంగా ఉన్నావని బలవంతాన చెబితే తప్ప ( అవి ప్రత్యామ్నాయంగా కనిపించవు). తత్ఫలితంగా, ఈ అధ్యాయములో

నున్న నియమాలు సీనాయి కొండపై మోషేకు దేవుడిచ్చిన నియమాల మొత్తమునకు ప్రతినిధిగా ఉన్నవని అనువదించడం ఉత్తమం. ఈ విధమైన నియమాలు ఈ సమయంలో ఎందుకు చెప్పబడివంటే అవి ఇశ్రాయేలీయుల పరిస్థితికి ఔచిత్యంగా (సంబంధించి) ఉన్నవి గనుక.

## రెండవమారు పది ఆజ్ఞలను ఇచ్చుట (34:27, 28)

**27మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - ఈ వాక్యములను వ్రాసికొనుము; ఏలయనగా ఈ వాక్యములనుబట్టి నేను నీతోను ఇశ్రాయేలీయులతోను నిబంధన చేసియున్నాను. 28అతడు నలుబది రేయింబగళ్లు యెహోవాతో కూడా అక్కడ నుండెను. అతడు భోజనము చేయలేదు నీళ్లు త్రాగలేదు; అంతలో ఆయన ఆ నిబంధన వాక్యములను, అనగా పది ఆజ్ఞలను ఆ పలకమీద వ్రాసెను.**

**వచనము 27.** నియమాలు దేవుడు ఇచ్చెను; స్వయంగా ఆయనే వాటిని పలికెను (34:10). అదనంగా, భవిష్యత్తులో **ఇశ్రాయేలీయులను** నడిపించుటకు మరియు హెచ్చరించుటకు బోధించుటకు దేవుడు [వాటిని] **వ్రాయుమని మోషేను** హెచ్చరించెను. **ఈ వాక్యములనుబట్టి** ఆయన ప్రజలతో **నిబంధనను** పునరావృతం చేసెను.

**వచనము 28.** దేవుని యొద్ద నుండి ఆజ్ఞలను పొందుకొని దానిని వ్రాయుటకు (ద్వితీ. 10:10 చూడండి) నలబై దినములు మరియు నలబై రాత్రులు గడిపాడు. ఆయన ఉపవాసము చేసిన సమయంలో; **అతడు భోజనము చేయలేదు నీళ్లు త్రాగలేదు.**[8] ప్రతినిధిగా ఇశ్రాయేలీయుల మారుమనస్సును మోషే దేవునికి ప్రత్యక్షపరుస్తున్నాడు. ద్వితీయోపదేశకాండము 9:18 ఇలా చెప్తుంది,

> "మీరు యెహోవా దృష్టికి ఆ చెడునడత నడిచి చేసిన మీ సమస్త పాపముల వలన ఆయనకు కోపము పుట్టింపగా చూచి, మునుపటివలె అన్నపానములు మాని నలువది పగళ్లు నలువది రాత్రులు నేను యెహోవా సన్నిధిని సాగిలపడితిని."

వచనము 28లో తరువాయి భాగంలో అనేకమైన వాదనలు ఉన్నాయి: **అంతలో ఆయన ఆ నిబంధన వాక్యములను, అనగా పది ఆజ్ఞలను ఆ పలకమీద వ్రాసెను.** "అతడు" అను పూర్వపదము మునుపటి వచనములో కర్త అయిన మోషేను సూచిస్తుంది. సర్వనామమును ఒత్తి చెప్పకుండా NASB ఈ ఆలోచనను సమర్థిస్తుంది. అయితే, అధ్యాయము ప్రారంభంలో, మొదటి పలకలమీదనున్న వాక్యములను నేను ఈ పలకలమీద వ్రాసెదను" అని దేవుడు చెప్పెను (34:1). కథకునికి, "రెండు వాక్యభాగాలు ఒకే అర్థమునిస్తాయి; ఒకే విధమైన సంఘటనను వివరించుటకు అవి రెండు మార్గాలు" అని Cole వాదించాడు.[9] పాత నిబంధన వేదాంతం ప్రకారంగా, ఏమి జరిగినను దానికి దేవుడే సూత్రదారి.

John I. Durham ఇచ్చిన మరొక అవకాశం ఏమనగా, వాక్యభాగము చివరలో దేవుడు కర్తగా ఉన్నాడు.[10] ఈ సమయంలో, దేవుడు రెండు పలకలమీద పది ఆజ్ఞలను వ్రాసెను (34:1లో ఆయన చెప్పిన విధంగా), మరియు మిగతా నియమాలను మరియు

కట్టడలను మోషే వేరే దానిమీద వ్రాసెను (24:4లో చెప్పిన విధంగా). మోషే దేవునిని గూర్చి మాట్లాడిన సమాంతర లేఖనమైన ద్వితీయోపదేశకాండము 10:4 ఈ అనువాదమును సమర్థిస్తుంది: "ఆ సమాజదినమున ఆ కొండమీద అగ్ని మధ్యనుండి తాను మీతో పలికిన పది ఆజ్ఞలను మునుపు వ్రాసినట్టుగానే యెహోవా ఆ పలకలమీద వ్రాసెను; యెహోవా వాటిని నాకిచ్చిన తరువాత నేను తిరిగి కొండ దిగివచ్చి."

## దేవుని మహత్వము ప్రచురము చేయబడెను (34:29-35)

**[29]మోషే సీనాయికొండ దిగుచుండగా శాసనములు గల ఆ రెండు పలకలు మోషే చేతిలో ఉండెను. అతడు ఆ కొండ దిగుచుండగా ఆయన అతనితో మాటలాడుచున్నప్పుడు తన ముఖచర్మము ప్రకాశించిన సంగతి మోషేకు తెలిసి యుండలేదు. [30]అహరోనును ఇశ్రాయేలీయులందరును మోషేను చూచినప్పుడు అతని ముఖచర్మము ప్రకాశించెను గనుక వారు అతని సమీపింప వెరచిరి. [31]మోషే వారిని పిలిచినప్పుడు అహరోనును సమాజ ప్రధానులందరును అతని యొద్దకు తిరిగి వచ్చిరి, మోషే వారితో మాటలాడెను. [32]అటుతరువాత ఇశ్రాయేలీయులందరు సమీపింపగా సీనాయికొండమీద యెహోవా తనతో చెప్పినది యావత్తును అతడు వారి కాజ్ఞాపించెను. [33]మోషే వారితో ఆ మాటలు చెప్పుట చాలించి తన ముఖము మీద ముసుకు వేసికొనెను. [34]అయినను మోషే యెహోవాతో మాటలాడుటకు ఆయన సన్నిధిని ప్రవేశించినది మొదలుకొని అతడు వెలుపలికి వచ్చువరకు ఆ ముసుకు తీసివేసెను; అతడు వెలుపలికి తనకు అజ్ఞాపింపబడినదానిని ఇశ్రాయేలీయులతో చెప్పెను. [35]మోషే ముఖచర్మము ప్రకాశింపగా ఇశ్రాయేలీయులు మోషే ముఖమును చూచిరి; మోషే ఆయనతో మాటలాడుటకు లోపలికి వెళ్లువరకు తన ముఖముమీద ముసుకు వేసికొనెను.**

**వచనము 29. మోషే రెండు పలకలతో పర్వతము దిగివచ్చినప్పుడు**, దేవునిని ఆయన ఎదుర్కొన్నప్పుడు అతని **ముఖచర్మము** ప్రకాశించెనను విషయము ఆయనకు తెలియలేదు.[11] మోషే ముఖంలో ప్రకాశించిన ఆ వెలుగు దేవుని మహిమను ప్రతిబింబిస్తుంది, ఆయన సన్నిధిలో ఉన్న ఫలితంగా కనిపిస్తుంది (2 కొరింథీ. 3:7).

**వచనము 30. మోషేను** చూచినప్పుడు **ఇశ్రాయేలీయులు** భయపడిరి. దేవుడు పర్వతముపై నుండి మాట్లాడినప్పుడు ప్రజలు **భయపడిన** రీతిగా (20:18, 19) దేవుని ప్రతినిధి వారి దగ్గరకు వచ్చినప్పుడు కూడా భయపడిరి. దేవుని పరిశుద్ధ ప్రసన్నత ప్రమాదకరమైనది; ఆహ్వానం లేకుండా దేవునిని గాని లేదా దేవునికి సంబంధించినవి గాని ముట్టినట్లైతే మరణమే. ఈ సంఘటనలో ప్రజలు సురక్షితంగా ఉన్నారు. మోషే దేవునితో ఉన్నాడనియు మరియు దేవుడు **ఆయన** ద్వారా మాట్లాడెను కానీ రాజ్యమునకు మాత్రం ఎటువంటి హాని కలిగించలేదనియు మోషే యొక్క మారిన రూపం తెలియజేస్తుంది.

**వచనములు 31, 32.** అందుచేత, **మోషే వారిని పిలిచినప్పుడు అహరోనును . . . ప్రధానులందరును అతని యొద్దకు తిరిగి వచ్చిరి.** అప్పుడు **మోషే వారితో మాటలాడెను.** స్పష్టంగా, మోషే వారి భయమును పోగొట్టుట తప్ప ఏమియు చేయలేదు. బహుశా

అతని అనుభవములను వారికి చెప్పి ధర్మశాస్త్రమును చదువుటకు సమయమును ఏర్పాటు చేసెను.

అటుతరువాత, **ఇశ్రాయేలీయులందరు సమీపింపగా సీనాయికొండమీద యెహోవా తనతో చెప్పినది యావత్తును అతడు వారి కాజ్ఞాపించెను.** ఈ సందర్భంలో, నిబంధన ధృవీకరణ వేడుకలో చేసినట్లుగానే (24:3, 7), ఇశ్రాయేలీయుల కొరకు దేవుడు తనకిచ్చిన నియమాలను మోషే ప్రజల కొరకు చదివియుండవచ్చు లేదా వర్ణించియుండవచ్చు. ధర్మశాస్త్రముకు విధేయత చూపుతామని ప్రజలు మరల ప్రమాణం చేసినట్లు వాక్యభాగం చెప్పుటలేదు గాని, మునుపు ఇచ్చిన సంఘటన ప్రకారంగా బహుశా వారు (ప్రమాణము) చేసియుండవచ్చు.

**వచనము 33.** ఈ అధ్యాయములోని చివరి వచనములు మోషేకు దేవుడిచ్చు మిగిలిన ప్రత్యక్షతలను గూర్చి వెల్లడిపరుస్తాయి. అవి ప్రకాశవంతమైన మోషే **ముఖచర్మము** తాత్కాలికం కాదు గానీ అది నిరంతరం జరుగునది అని సూచిస్తాయి. వాస్తవానికి, ఆయన **ముఖము** రోజువారీ వ్యవహారాలను తికమకపెట్టునంత ప్రకాశవంతంగా ఉంది; గనుక, ఆయన దేవుని దూతగా (దేవునికి ప్రతినిధిగా మాట్లాడు) పనిచేయనప్పుడు మాత్రం, అతని ముఖము **ముసుగుతో** కప్పబడెను.

**వచనములు 34, 35. మోషే** దేవుని యొద్ద నుండి సందేశమును పొందుకొనునప్పుడు మాత్రం, **అతడు ముసుగు తీసివేసెను.** ఈ సమయంలో, ఈ ప్రత్యక్షతలు (వెల్లడిపరచబడిన సంగతులు) బహుశా గుడారములో జరిగియుండవచ్చు (33:7-11). మోషే వెలుపలకు వచ్చి దేవుని మాటను వెల్లడిపరచినప్పుడు, **మోషే ముఖచర్మము ప్రకాశింపగా** వారు చూచితిరి. ఈ మాటలు దేవుని యొద్ద నుండి వచ్చినవని ఇది వారికి ఒత్తి చెప్తుంది.[12] మిగతా సమయము, మోషే అతని **ముసుగును** ధరించవలసిన అవసరం ఉంది.

## అన్వయము

### పునరుద్ధరణ తరువాత, ఏమిటి? (అధ్యా. 34)

గారడీవాడైన సీమోను వలె, వ్యక్తిగత క్రైస్తవులు కొన్నిసార్లు పునరుద్ధరించబడాలి (అపొ. 8:18-24; గలతీ. 6:1; యాకోబు 5:20). కొన్నిసార్లు సమాజమంతా పునరుద్ధరించబడాలని ఆసియాలోని ఏడు సంఘాలకు వ్రాయబడిన పత్రికలు సూచిస్తాయి (ప్రకటన 2:5). పునరుద్ధరణలో ఏమి జరుగుతుంది? స్పష్టంగా, పడిపోయినవారు (తప్పిపోయినవారు) తమ పాపములను గ్రహించి మారుమనస్సు పొందాలి (అపొ. 8:22; ప్రకటన 2:5) మరియు దేవుడు వారిని క్షమిస్తాడు. తరువాత ఏంటి? పునరుద్ధరించబడిన వ్యక్తి మరలా పడిపోకుండుట యెట్లు? సమాధానమేమనగా పునరుద్ధరణ.

నిర్గమకాండము ఈ నియమమును వర్ణిస్తుంది. 32 మరియు 33 అధ్యాయాలలో, ఇశ్రాయేలీయులు పాపం చేసారు తరువాత క్షమించబడ్డారు. వాగ్దాన భూమికి ప్రయాణం

కొనసాగించక మునుపు, వారికి పునరుద్ధరణ, పునర్నిర్మాణం మరియు పునరుజ్జీవం అవసరం! క్రైస్తవులు పునరుద్ధరించుకోవలసిననవి ఖచ్చితంగా అవే.

*మన దర్శనమును పునరుద్ధరించుకొనుట.* ఇశ్రాయేలీయులకు దేవుడు తెలుసు; ఆయన ప్రసన్నతను ప్రజలు అనుభవించారు. ఇప్పుడు వారు ఆయనలో నున్న తమ విశ్వాసమును పునరుద్ధరణ చేసుకోవాలి. ఆ అవసరమును తీర్చేందుకు, ఆయనను చూచుటకు దేవుడు మోషేను అనుమతించెను (34:1-9; 33:18-23 చూడండి). అత్యంత ప్రాముఖ్యంగా, దేవుడు ఆయనను గూర్చి మోషేకు మరియు ఇశ్రాయేలీయులకు వివరించాడు. నిర్గమకాండము 34:6, 7లో ఆయనను ప్రేమగల దేవునిగా వర్ణిస్తుంది: "కనికరము, దయ, దీర్ఘశాంతము, మరియు విస్తారమైన కృపాసత్యములుగలవాడు వేయి వేలమందికి కక్కృపను చూపువాడు." ప్రేమగల దేవునిగా, ఆయన "అపరాధమును పాపమును క్షమించువాడు." ఆయన పాపమును శిక్షించు దేవుడుగా ఉన్నాడు: "ఆయన ఏమాత్రమును దోషులను నిర్దోషులగా ఎంచక మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారుల మీదికిని కుమారుల కుమారుల మీదికిని రప్పించువాడు." ఆయన ప్రేమించు దేవుడు మాత్రమే కాదు గానీ శిక్షించు దేవుడుగా కూడా ఉన్నాడు. పశ్చాత్తాపం పొందని పాపులను ఆయన శిక్షిస్తాడు (రోమా. 11:22 చూడండి). వారి చరిత్రలోని ఈ సమయంలో, ఇశ్రాయేలీయులు ఇటువంటి దేవుని లక్షణాలను గూర్చి నేర్చుకోవాలి.

మనం పునరుద్ధరించబడాలంటే, దేవుడు ఎలా ఉన్నారో ఆయనను అలానే చూడాలి: కనికరముగలవాడు మరియు క్షమించువాడు, గానీ కఠినమైనవాడు మరియు శిక్షించువాడుగా ఉన్నాడు. మనం పశ్చాత్తాపపడుటకు ఇష్టంగా ఉన్నామా లేమా అనుదానిని ఆధారము చేసికొను ఆయన మనతో వ్యవహరిస్తాడు. ఒకసారి పునరుద్ధరించబడిన పిమ్మట, మన పాపములను క్షమించిన ప్రేమగల తండ్రి, మనము వెనుదిరిగి లోకములోకి వెళితే మనలను శిక్షిస్తాడని మనం గుర్తుంచుకోవాలి.

*దేవునితో మన నిబంధనను పునరుద్ధరించుకొనుట.* నిర్గమకాండములో ఇశ్రాయేలీయుల యొక్క మొదటి అనుభవాలేవనగా - మోషే ద్వారా, తెగుళ్ల ద్వారా, సముద్రములో నుండి విముక్తి ద్వారా, అరణ్య ప్రయాణం ద్వారా, సీనాయి యొద్ద వారి అనుభవాల ద్వారా వారు దేవునిని తెలుసుకొన్నారు. అటుతరువాత వారు ఆయనకు విధేయత చూపుతామని ఒప్పందం చేసుకొని దేవునితో ఒక నిబంధనను చేసారు (అధ్యా. 19). వారు గొప్ప పాపం చేసిన తరువాత (అధ్యా. 32), నిబంధనను పునరుద్ధరణ చేసుకొన్నారు.

నిర్గమకాండము 34లో చెప్పబడిన వాటిలో ఎక్కువగా ఇశ్రాయేలీయుల యొక్క మొదటి అనుభవాలే. మునుపటివలె, దేవుడు మోషేకు ప్రత్యక్షమై, క్రొత్తగా రెండు పలకలపై ఆజ్ఞలు వ్రాయబడ్డాయి. రాజ్యమును "ఆయన స్వాస్థ్యముగా" చేసుకొనుమని మోషే దేవునిని వేడుకొన్నప్పుడు (34:9), 19:5లో దేవుడు ఉపయోగించిన పదాలనే మోషే ఉపయోగించాడు. పది ఆజ్ఞలు వచనము 28లో చెప్పబడ్డాయి. మరలా, మోషే ఆజ్ఞలను ప్రజలకు ఇచ్చాడు (34:31, 32; నిర్గమ. 24 చూడండి). స్పష్టంగా, దేవుడు ఇశ్రాయేలీయులతో న నిబంధనను పునరుద్ధరణ చేస్తున్నాడు (34:9, 10).

క్రైస్తవులంగా మనము పునరుద్ధరించబడాలంటే, దేవునితో మన నిబంధనను పునరుద్ధరించుకోవాలి. దేవునితో ఒక క్రైస్తవుని యొక్క మొదటి ఒప్పందం ఇశ్రాయేలీయుల మాదిరిగానే ఉంటుంది. క్రైస్తవులంగా మారినప్పుడు, "దేవుడు చెప్పినదంతా మనం చేద్దాం" అని చెప్తాము. మనం పాపంలో పడినప్పుడు, ఆ నిబంధనను మర్చిపోతాం. తిరిగి (దేవుని యొద్దకు) రావాలంటే, నిబంధనను పునరుద్ధరించుకొని, దేవుడు కోరినదంతా చేస్తాననే ఒక తాజా నిర్ణయము తీసుకొని మనల్ని మనం (దేవునికి) అంకితం చేసుకోవాలి.

*దేవుడు కోరుకొన్న దానిని అర్థం చేసుకొనే విషయంలో పునరుద్ధరణ చేసుకొనుట.* దేవుడు గతంలో ఇచ్చిన ఆజ్ఞలను పునరావృతం చేసాడని నిర్గమకాండము 34 సూచిస్తుంది. దేవుడు తమను కనాను దేశమునకు నడిపిస్తాడను వాగ్దానము ఇశ్రాయేలీయులు మరలా వినవలసిన అవసరం ఉంది (34:10, 11). దేవుడు తమ సంపూర్ణ భక్తిని కోరుకొంటున్నాడని వారికి జ్ఞాపకం చేయబడాలి. ఈ భక్తి/ఆరాధన, ఆరాధనను చేయు సాధారణ కాలములలో గాని (34:18, 21-25), ఇచ్చుటలో గాని (34:19, 20, 26), మరియు పది ఆజ్ఞల ప్రకారం (34:28) ఇతరులను సరిగా చూచుటలో గాని ఏ ఇతర దేవతలకు నమస్కారము చేయకూడదని (34:12-17) సూచిస్తుంది.

మనం కూడా దేవుని ఆజ్ఞలను (దేవుడు కోరుకుంటున్న వాటిని) నూతన దృష్టితో చూడాలి. దేవుని యెడల మన ఒప్పందం, దేవునిని మరియు మానవునిని ప్రేమించుట ద్వారా దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు మనకు మనం పూర్తిగా సమర్పించుకోవాలని సూచిస్తుంది. దేవుని ఆజ్ఞల యెడల మన అవగాహనను పునరుద్ధరించుకొని మరియు ఆయన నియమాలకు విధేయత చూపాలనే గట్టి నమ్మకమును పునరుద్ధరణ కోరుకొంటుంది. మన జీవితము ఆ నిర్ణయాన్ని ప్రతిబింబించకపోతే, మన పునరుద్ధరణ నిరుపయోగమే.

*ముగింపు.* ఇశ్రాయేలీయులు చేసిన భయంకరమైన పాపం తరువాత, వారికి మరొక నూతన ఆరంభం కలిగింది. నిబంధన పునరుద్ధరణ చేయబడి కృపగల దేవుని ద్వారా వారి పాపములు క్షమించబడిన పిమ్మట, ఇశ్రాయేలీయులు ప్రత్యక్ష గుడారమును నిర్మించి, వారి యొక్క గొప్ప ఔదార్యమును మరియు విధేయతను కనుపరచారు. పాపం నుండి వెనుదిరిగి పునరుద్ధరించబడుటకు, మనలను మనం దేవుని ఇష్టానికి సమర్పించుటకు ఇశ్రాయేలీయుల యొక్క అనుభవం మనలను ప్రోత్సహించును గాక.

## దేవుడు దయగలవాడు మరియు శిక్షించువాడు (34:6-8)

బహుశా పాత నిబంధనలోని ఇతర వాక్యభాగాల కంటే, ఈ వాక్యభాగము దేవుని స్వభావమును తేటపరుస్తుంది. 34:6-8లో ఉన్న మాటలు ఒక విశ్వాస ప్రమాణము ఉంది. దేవుడు మోషేకు ప్రత్యక్షమైనప్పుడు, ఆయన దయ, కనికరము, కృప గలవాడుగా మరియు శిక్షించువాడిగా ఆయనను గూర్చి కనుపరచుకొన్నాడు. ఆయన క్షమిస్తాడు గాని, "దోషులను నిర్దోషులనుగా ఎంచడు." దేవునిని అర్థం చేసుకోవాలంటే, ఆయన స్వభావంలోని ఈ రెండు అంశాలను మనం అర్థం చేసుకోవాలి (రోమా. 11:22

చూడండి). మోషే చేసినట్లు మనం చేయాలి: నేల వరకు తలవంచుకొని నమస్కారము చేయాలి!

## లోకముతో ఎటువంటి ఒప్పందం చేసుకొనకుడి (34:11-17)

వాగ్దాన దేశపు వాసులను బయటకు వెళ్లగొట్టుదునని దేవుడు ఇశ్రాయేలీయులతో చెప్పెను (34:11). అటుతరువాత, ఈ ప్రజలతో నిబంధనలు చేసుకొనకుడని ఆయన వారికి హెచ్చరించెను; అలాటి సంబంధాలు ఇశ్రాయేలీయులను సత్యమైన దేవునిని నుండి తమ దృష్టిని మలచి విగ్రహారాధన వైపు తమ దృష్టిని మళ్లిస్తాయి (34:12-17). ఒక క్రైస్తవుడు అవిశ్వాసులతో ముడినప్పుడు వచ్చు అపాయము - వివాహ సంబంధములో కనిపించినంతగా మరి దేనిలోను కనిపించదు. పౌలు క్రైస్తవులకు ఇచ్చిన హెచ్చరిక సరైనది: "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు?" (2 కొరింథీ. 6:14). దేవునినుండి పాపంలోకి నడిపించే అవిశ్వాసులతో యేసు అనుచరులు ఎటువంటి ఒప్పందమును చేసికొనకూడదు, ఎటువంటి సంబంధం ఉండకూడదు, పొత్తు ఉండకూడదు (1 కొరింథీ. 15:33).

## నీతిగల రోషము (34:14)

నీతిగల రోషముతో దేవుడు ఆయన ప్రజలయెడల రోషము కలిగినవాడు. వారాయనకు అవిధేయులుగా ఉండుట ఆయనకు ఇష్టం లేదు. ఎందుకు? వారి అవిశ్వాస్యత అతనిని చెడుగా ప్రతిబింబించుట మాత్రమే కాదుగానీ అది వారికి మంచిది కాదు! ఆయనను విడిచిపెట్టినవారు ఆయన ఇచ్చు ఆశీర్వాదములను పొందుకోలేరు (వక్రీకరిస్తారు). నేడు కూడా ఆయన తన ప్రజల పట్ల రోషముగల దేవునిగా ఉన్నాడు. ఆయనను విడిచిపెట్టి ఇతర దేవతలవైపు వెళ్లడం ఆయనకు ఇష్టం లేదు ఎందుచేతననగా అలా చేయుట మనకు మంచిది కాదు!

## దేవుని ప్రసన్నత ద్వారా రూపాంతరము చెందుట (34:29-35)

34:29-35లో మోషే దేవునిని ఎదుర్కొనుట ద్వారా ఆయన ముఖము ప్రకాశవంతమాయెను. ఆయన ప్రకాశవంతమైన ముఖము, ఆయన దేవుని సమక్షంలో ఉన్నాడని మరియు దేవుని ప్రతినిధిగా ఉన్నాడను విషయము ప్రజలను ఆకట్టుకొంది. క్రైస్తవులు దేవుని యొద్దకు సమయం గడిపినప్పుడు, దేవుడు మనలను కూడా రూపాంతరపరుస్తాడు (రోమా. 12:1, 2; 2 కొరింథీ. 3:18). అది ఇతరులకు కనిపించు విధంగా ఆయన చేస్తాడు.

## ప్రకాశవంతమైన మోషే ముఖము, ముసుకు, మరియు నూతన నిబంధన

## (34:29-35; 2 కొరింథీ. 3:7-18)

మోషే ముఖంలో ప్రకాశించిన దేవుని మహిమ ధర్మశాస్త్రమును మహిమగలదిగా (తగ్గిపోవునదైన మహిమను) సూచిస్తుందని పౌలు వివరించాడు. అయితే, నూతన నిబంధన అత్యధిక మహిమగలదని ఆయన చెప్పారు. మోషే ముఖమును కప్పిన ముసుకుతీసివేయబడింది తద్వారా క్రీస్తులోనున్నవారు దేవుని మహిమను చూస్తారని పౌలు చెప్పాడు. అయితే, మోషే ధర్మశాస్త్రం తీసివేయబడిందని అర్థం చేసుకోనని వారికి మాత్రం ముసుకు ఉంటుంది. గొప్పవైన ఆత్మీయ సత్యాలను గ్రహించుటకు వారు అంధులు.

---

సూచనలు

[1]ఈ సందర్భంలో దేవుడు ఆయనను గూర్చి ప్రత్యక్ష పరచుకొనుట అనేది ఇశ్రాయేలులో ఒక విధమైన విశ్వాస ప్రమాణముగా నిలచింది (సంఖ్యా. 14:18; నెహెమ్యా 9:17; కీర్తనలు.. 86:15; యోహా 4:2). [2]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 226. [3]Cole, ఒక వేరే విధమైన వీక్షణను ఇస్తూ ఇలా వ్రాసాడు, "ఇక్కడ ఇవ్వబడిన 'ఆశ్చర్యం' కనానీయులను త్రోలివేయుట మరియు ఇశ్రాయేలీయులకు కనాను దేశమును బహుమతిగా ఇచ్చుటలో వివరించబడింది" (Ibid., 229). [4]Ibid., 230. [5]Ibid., 231. [6]Ibid. [7]ఉదాహరణకు, J. Philip Hyatt, *Exodus*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 319-22 చూడండి. [8]ఇతర సందర్భాలవలె, ఈ సందర్భంలో, యేసు మోషేను పోలియున్నాడు. అరణ్యంలో, యేసు సాతానుచే శోధించబడక మునుపు, ఆయన నలభై పగళ్లు నలభై రాత్రులు ఉపవాసముండెను (మత్తయి 4:2). [9]Cole, 227. [10]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 462-63.

[11]కొండమీద రూపాంతరము చెందినప్పుడు యేసు ముఖము కూడా ప్రకాశించెను (మత్తయి 17:2). యేసు, దేవుని ప్రతినిధివలె, "ఈ అంత్యదినాల్లో" (హెబ్రీ. 1:1, 2) "మరి ఎక్కువైన [నూతన] నిబంధనకు మధ్యవర్తియై యున్నాడని" ఈ సంఘటన సూచిస్తుంది. [12]కొంతమంది ప్రజలు క్రీస్తులో పాత నిబంధన తీసివేయబడిందని తెలుసుకోలేక సువార్తను ఎలా తిరస్కరిస్తున్నారో తెలియజేయుటకు మోషే ముఖముపై ముసుగును పౌలు ఉపయోగించాడు (2 కొరింథీ. 3:12-18).